




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 6 | జనవరి | 2026 ◆ పేజీలు : 5

# 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద టెంట్, కుర్చీలు, త్రాగు నీరు అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 185 కేంద్రాల్లో యూరియా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్లూ జే (ఐజేయు) నాయకులు

## - పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** నూతన సంవత్సరం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టర్ పి . శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు డిసిపి (అడ్మిన్) బి . రామానుజమ్ లను యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి

మిగతా 2 లో... ▸

# ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

2 లో...





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు

2 లో... ▸

# కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు



(మొదటి పేజీ తరువాయి...)

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పరి పాలన వ్యవహారాలు, శాంతి భద్రతలు, ఇటీవల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరు పై అభినందనలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

**మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు**

**బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి ఐదు గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిక 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ, 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32 వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి, 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణిలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉన్నదని వ్యక్తపరిచారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం



**మధిర ప్రజా జ్యోతి** సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఉద్యమాల బాటలో పని చేస్తున్న మాదిగ యువసేన అధ్యక్షులు కూరపాటి సురేష్ మాదిగ కుమారుడు కూరపాటి హర్షవర్ధన్ ( సూర్యుడు) పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి అల్పాహారం అందజేసిన సురేష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు హర్షవర్ధన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుని కోరుకున్నారు

# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ★ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోనీ కమీటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్టరిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమీటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చిల్డ్రన్ హోమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, డి.హెచ్.ఈ. డబ్ల్యూ సమీన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్ సచిన్ సావంత్ ల దిశానిర్దేశాల మేరకు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన మండల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం నిర్వహించనైనది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 8వ తారీఖు లోపు మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు పంపించవలసిందిగా కోరడమైనది,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు జనవరి 26 వ తేదీ నుండి జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు, ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జెండా కట్టి జెండా పండుగ కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు, అదే విధంగా జెండాలు, ఇతర సామాగ్రి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులకు అందజేయాలని మండల పట్టణ అధ్యక్షుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించనైనది. అదే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వీ బి జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రజలకు ఉపాధి హక్కు,పంచాయితీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని ఏ ఐ సి సి ఆదేశానుసారం రాబోయే రోజుల్లో కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేసినారు. అదే విధంగా మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కీ రోల్ గా వ్యవహరిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సహచర మంత్రి వర్గం అందిస్తున్న ప్రజా పాలనలో పేదలకు అన్ని పథకాలను చేరేలా చూడాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలని దిశానిర్దేశం చేసినారు, ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, గాలి దుర్గారావు,కొమ్మినేని రమేష్ బాబు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర, కాసర చంద్రశేఖర్ రెడ్డి, శివ వేణు, పంది వెంకటేశ్వర్లు, కళ్ళెం వెంకటరెడ్డి తదితర మండల పట్టణ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, బోజెడ్ల సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగనవాడి చిన్నారులకు స్వెటర్స్ అందించిన స్ఫూర్తి ఫౌండేషన్



**కల్లూరు జనవరి05(ప్రజా జ్యోతి)** అంగన్వాడీ చిన్నారులకు స్ఫూర్తి ఫౌండేషన్ స్వెటర్స్ అందించారు. కల్లూరు సెక్టార్ పరిధిలోని 14 అంగన్వాడి సెంటర్లలోని చిన్నారులకు స్ఫూర్తి ఫౌండేషన్ బాధ్యులు వరకా రామారావు ఆధ్వర్యంలో చలి కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ చలికి చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ ముందుకు వచ్చి చలి దుస్తులు వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 140 మంది చిన్నారులకు స్వెటర్స్ అందించటం, స్ఫూర్తి ఫౌండేషన్ గొప్పతనం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం వల్ల సమాజంలో నిరుపేద పిల్లలకు ఎంతగానో ఉపయోగపడు తుందని, స్ఫూర్తి ఫౌండేషన్ అధినేతలు సిడిపిఓ అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు చేసి,ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,చిన్నారులు,తల్లి పిల్లలు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న ఐఎన్టీయూసీ నాయకులు

- వన దేవతలకు మొక్కులు సమర్పించిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్
- పాల్గొన్న సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు తీగల





**సత్తుపల్లి జనవరి05(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా , తాడ్వాయి మండలం మేడారంలో తెలంగాణ వన జాతర , తెలంగాణ రాష్ట్రంలో కుంభమేళాగా పిలుచుకునే జాతర వన దేవతలు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు కేంద్ర కమిటీ , సింగరేణి అన్ని ఏరియాల నాయకులు.సత్తుపల్లి తీగల క్రాంతికుమార్ ఐఎన్టియుసి నాయకుల తో కలిసి సోమవారం అమ్మవార్లను దర్శించుకున్నారు.కార్మికులు , కుటుంబ సభ్యులు , బంధు మిత్రులు , శ్రేయోభిలాషులపై సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దీవెనలు ఉండాలని కోరుకున్నామని తెలియజేసిన తీగల క్రాంతికుమార్.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కంపేల్లి సమ్మయ్య , జెట్టి శంకర్రావు , సత్తుపల్లి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు బాలాజీ , పోగుల నాగేశ్వరరావు , నాయకులు ప్రసన్న , సురేష్ , శ్రీధర్ , రషీద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మాటూరు గ్రామంలో మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, పుట్టా సృజన కుమారి చేతుల మీదగా సుమారు 31 006 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పల్లపాటి రాధమ్మ కి అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఎకిటీల కృష్ణారావు, మరియు గ్రామ శాఖ సభ్యులు, కోల శంకర్రావు, కొట్టే గోపాలకృష్ణ ,పుట్టా అబ్రహం, మేడిశెట్టి శ్రీను, మేడిశెట్టి వెంకట్ రావమ్మ. , kS రాజు , గొల్లమందల స్వరూప, కొట్టే విజయలక్ష్మి, కొంగల భాస్కరరావు, పుట్టా శ్రీనివాసరావు,పుట్టా ఏసుదాసు, వేల్పుల అనంత రాములు, బోర్ల అశోక్, వారం శ్రీనివాసరావు, షేక్ సుభాని, బొంత తిరుపతి రావు, మడిపల్లి దుర్గారావు, పాల్గొన్నారు.



## దమ్మాయిగూడెంలో అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ



**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి వీరాదాసు వినోద ఆధ్వర్యంలో చేపట్టగా, చిన్నారులకు ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచి వీరాదాసు వినోద మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారలకు పోషణతో పాటు విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల సమగ్ర అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్, ఐ సీ డీ ఎస్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్లు ఎం. నాగేంద్ర, కె. నాగమణి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో బొమ్మల కొలువు వేడుకలు



**ఖమ్మం – వైరా జనవరి 5 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వాణి వివేకనంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులకు ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరావు, హాజరై వేడుకలను తిలకించారు. ధనుర్మాసంలో సోమవారం మంచి రోజు కావటంతో, విద్యాలయంలో బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల బొమ్మలను తీసుకొచ్చి టీచర్స్ సహకారంతో సరస్వతి అమ్మవారి దగ్గర అందంగా బొమ్మలను అమర్చి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ, సంక్రాంతి పండగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ బోధించారు. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదాలతో విద్యార్థులందరికీ చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలని నూతన సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి జరగాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులందరినీ పూలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, జనవరి 5 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనర్ తండా బొట్రాస్ కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఇరుముడి కార్యక్రమానికి వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోరంగా భక్తి భావంతో ఉంటారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి, ఆ భక్తి మార్గం వలన ప్రతి ఒక్కరిలో శాంతి, సమానత్వం, గౌరవ భావాలు కలిగి ఉంటారని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, గూగులోత్ సురేష్, స్వాములు భూక్య కిషన్ గురు స్వామి, భూక్యా రాం కిషోర్ స్వామి,గుగులోత్ హారు స్వామి , బానోత్ రాజేష్ స్వామి, , గుగులోత్ సాయి స్వామి,బానోత్ హున్య స్వామి, మధు స్వామి, కల్యాణ్ స్వామి, బాణోత్ సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

- సూపర్వైజర్ రమణ.



**కారేపల్లి, జనవరి 5, ప్రజా జ్యోతి:** గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ రమణ అన్నారు. సోమవారం చీమలపాడు సెక్టారు పరిధిలోని జైత్రామ్ తండా అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ మూడు జయంతి అధ్యక్షతన ఏ ఎల్ ఎం ఎస్ ఎస్ సి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ ఆకుకూరలు, పాలు, గుడ్లు ,పండ్లు వంటి వాటితో పాటు క్యాల్షియం టాబ్లెట్ , ఐరన్ టాబ్లెట్లు కూడా సెంటర్లోనే వే సుకోవాలన్నారు .గర్భిణీ ,బాలింతలు ఆరోగ్యలక్ష్మి భోజనము అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని అన్నారు. తక్కువ బరువు ఉన్న ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సూపర్వైజర్ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుందనీ ,అలాగే వారికి పల్లె దవాఖానాలో డాక్టర్ కి చూ పించి పరీక్షలు నిర్వహించి సూపర్వైజరీ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుందనీ తెలిపారు. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు ఉన్నట్లయితే వారికి ఆకలి పరీక్ష నిర్వహించి, ఎన్ ఆర్ సి కి పంపించాలని, ఈ అవకాశాన్ని తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. సర్పంచ్ మూడు జయంతి ,ఉప సర్పంచ్ పోయినబోయిన నరసింహారావు, బానోతు తులసి రా మ్, మూడు వీరభద్రం, సూపర్వైజర్ ఎం.రమణ అంగన్వాడి టీచర్ భూక్య శారదా,బిందు, వంగాల శ్రీలక్ష్మి ,స్కూల్ టీచర్లు ఇంద్ర , శ్రీలత పాల్గొన్నారు.

## కుంట కట్ట దారిని శుభ్రం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్

**కారేపల్లి, జనవరి 5, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం గిద్దెవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ కుంట కట్ట పై ఊరు దగ్గర నుండి రైతులు వెళ్లే దారి మూసుకుపోయి ఉంది. దాంతో రైతులు, గ్రామస్తులు అటువైపు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ దేగల ధనలక్ష్మి ఉపేందర్లు సోమవారం జెసిబి సహాయం తో చెత్త చెదారాన్ని, ముళ్ళపొదలను తొలగించి, దారిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, పంచాయతి సెక్రటరీ రమేష్, గ్రామస్తులు కల్తీ అశోక్, కన్నెబోయిన చంద్రశేఖర్, కల్తీ అరుణ్ కుమార్, కిరణ్ భవన్ కుమార్, పవన్ ,పంచాయతీ సిబ్బంది వీసాల సురేందర్, పాల్గొన్నారు.



## బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

- కైలాస శర్మ, కొండపల్లి శ్రీనివాసరావు



**కారేపల్లి,జనవరి 5, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు వర్తింపచేయాలని విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం కారేపల్లి,కామేపల్లి, గార్ల సంయుక్త మండల అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ అన్నారు.సోమవారం అయన కారేపల్లి లో మాట్లాడుతూ అర్చక సంఘం కోశాధికారిగా కొండపల్లి శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ నిధికి నిధులు మంజూరు చేస్తూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వివి సురేష్ శర్మ,సలహాదారులు జై వెంకటేశ్వర శర్మ, కోశాధికారి జి లక్ష్మీనారాయణ శర్మ, ముఖ్య సభ్యులు చల్ల రామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం 59 వ డివిజన్ దానవాయిగూడెంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం విశ్వబ్రాహ్మణ ఆడపడుచులకు ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి పెండొట సోమేశ్వర చారి ఉపాధ్యక్షులు విజయగిరి సదానంద చారి ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ అధ్యక్షుడు వసంత బాబు ప్రధాన కార్యదర్శి దేశ రాజ వెంకటేశ్వర్లు కోశాధికారి నందిగాం బ్రహ్మం జస్టిస్ ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ మరియు ప్రముఖ కవి యిత్రి పార్య పుస్తక రచయిత్రి ఊర్మిళ సునంద మరియు తాడోజు వెంకటాచారి 59 డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలిత రాణి ఐతగాని రాఘవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ కాకతీయ కమ్మ సంఘాల సమాఖ్య క్యాలెండర్ను ఆవిష్కరణ

- సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు

**మధిర ప్రజా జ్యోతి :**తెలంగాణ కాకతీయ కమ్మ సంఘాల సమైక్య క్యాలెండర్ను మధిర కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు కరివేద వెంకటేశ్వరరావు సోమవారం మధిరలో ఆవిష్కరించారు. కె.వి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాకతీయ కమ్మ సంఘాల ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వెనకబడిన కమ్మ కులస్తులను ఆదుకోవడానికి మా సంఘం ఎప్పుడు ముందుంటుందని ముఖ్యంగా విద్యా వైద్య అంశాలపై దృష్టిసారించామని రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వెనకబడిన వారికి తోడ్పాటు అందిస్తామని .మధిర పరిసర ప్రాంతాల లో వెనకబడిన కమ్మవారికి సహాయఅందించడానికి సిద్ధంగా ఉన్నామని కె.వి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ మువ్వా రామకృష్ణచెరుకూరు కృష్ణారావు, ఎల్ ఎం ఎల్ శ్రీనివాసరావు, మందడపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి





**కల్లూరు జనవరి 05 ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన రెడ్డి ఆధ్వర్యంలో తొలి సారిగా గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలపై ప్రజల అభిప్రాయాల సేకరణ ప్రధానంగా గ్రామ పంచాయతీ కార్యాలయం మరమ్మత్తులు, రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు గ్రామంలో ఉన్న చేతి పంపులు పునరుద్ధరణ, స్మశాన వాటిక వద్ద గల బోరు 120 అడుగుల పునరుద్ధరణ తో నీటి సమస్యను అధిగమించే పనులు చేపట్టారు. మరియు గ్రామ ప్రజానీకం నుండి వచ్చిన అభ్యర్థనలు సమస్యలను స్వీకరించటం జరిగింది. ప్రతి సమస్యను ఒకటి తర్వాత మరి ఒకటి పూర్తి చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్, గ్రామ సెక్రెటరీ రాజు, వార్డ్ మెంబర్స్ కోట ఉపేంద్ర,కొండపల్లి మురళి, మడుగు వెంకటేశ్వరరావు, జె పుష్ప లత గోపాలరావు, మంచాల శిరోమణి మాధవరావు, కొనకళ్ళ తిరుపతిరావు, సుంకర నాగలక్ష్మి చారి, గాదె వెంకట రమణ కిరణ్, విశ్వాస్ ఏఎన్ఎం ఎస్, ఆశ కార్యకర్తలు, గ్రామ దీపిక వివో నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నెరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై వెంకటేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సైబర్ నెరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వియం బంజారా ఎస్సై వెంకటేష్ అన్నారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా వియం బంజారా బస్టాండ్ లో ప్రయాణికులకు వియం బంజారా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఉద్యోగాలు, లోన్లు వంటివి ఇప్పిస్తామని ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు జాగ్రత్త వహించాలని కోరుతున్నారు, తద్వారా ఆర్థిక మోసాలను అరికట్టవచ్చని వివరించారు.

## డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కొణిజర్ల ఎస్సై సూరజ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొణిజర్ల ఎస్సై సూరజ్ అన్నారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా కొణిజర్ల లో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఉద్యోగాలు,లోన్లు వంటివి ఇప్పిస్తామని ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు జాగ్రత్త వహించాలని కోరుతున్నారు, తద్వారా ఆర్థిక మోసాలను అరికట్టవచ్చని వివరించారు.

## గోనె సోలామన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు పి. ఎనోష్.



**కల్లూరు జనవరి 05 ప్రజా జ్యోతి:**తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్ కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్‌కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీలో టీజీఎమ్ వర్షిప్ సెంటర్ నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోనె సాల్మన్ రాజు 1983 నుండి ఎన్ఎస్యుఐ నగర ప్రధాన కార్యదర్శిగా ప్రారంభమై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించి పార్టీకి పనిచేశారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ సంఘ క్షేమం కోసం పనిచేస్తున్న వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని కోరారు. క్రైస్తవ సమాజాన్ని ప్రేమించి ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్స్ కు ప్రేమ విందు ఏర్పాటు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మందిర అలంకరణ కొరకు ప్రభుత్వం 30 వేల రూపాయలు ఇవ్వడంపై క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు, ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలిపారు.ముగ్గురు తో నియోజకవర్గ కమిటీని,15 మంది తో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,ఐదు మండలాల అధ్యక్షులు కార్యదర్శిలు పలువురు దైవజనులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్లో వచ్చే అనుమానస్పద లింకులను కానీ వెబ్సైట్ లు కానీ ఓపెన్ చేయొద్దని మోసపూరిత కాల్స్ ని రిసీవ్ చేసుకోవద్దని పండగ సందర్భంగా వచ్చే బహుమతులు లింకులను ఓపెన్ చేయద్దని ఏదైనా సందేహం వస్తే1930 నంబర్ కి డయల్ చేయాలని ఆయన సూచించారు ముఖ్యంగా పండగ సందర్భాలలో ప్రత్యేక బహుమతుల పేరిట ప్రజలను మోసం చేస్తారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



# రక్తపాతానికి మారుపేరు సిపిఎం

- విలువలు కలిగిన నేతలకు సీపీఎంలో స్థానం లేదు
- రక్తం పారే ప్రాంతంలో నీళ్లు పారిస్తున్న అపర భగీరథుడు భట్టి విక్రమార్క
- హత్యా రాజకీయాలకు కేంద్రంగా సీపీఎం
- విలేకర్ల సమావేశంలో పాల్గొన్నా ఐదు మండలాల అధ్యక్షులు



**మధిర ప్రజా జ్యోతి :**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై సిపిఎం పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు,స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,ముదిగొండ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం ముఠా రాజకీయాలు నచ్చకనే దూరం పెట్టిన ప్రజలు సామినేని హత్యలో సూత్రధారులు,పాత్రధారులు ఎంతో కాలం దాక్కోలేరన్నారు,ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హత్యా రాజకీయాలను ప్రేరేపించి రక్తపాతాన్ని సృష్టించేది సీపీఎం నేతలేన్నారు,రక్తపాతానికి మారుపేరు సీపీఎం అని, మిమ్ములను మీరే చంపుకొని,మీ కార్యకర్తలను మీరే కేసుల్లో ఇరికించి దశాబ్దాల పాటు రాజకీయం పబ్బం గడుపుకునే సంస్కృతి సీపీఎం నేతలదని వారన్నారు,ఈ తరహా రాజకీయాలతో జిల్లా ప్రజలు, మీ పార్టీ కేడర్ విసిగి వేసారి మిమ్ములను ఛీ కొట్టి మూలన కూర్చోబెట్టారని, ఇదే తరహాలో మీరు హత్యా,కుట్ర రాజకీయాలకు పాల్పడితే ప్రస్తుతం పిడికెడు గ్రామాల్లో ఉన్న ఈ కొద్దీ బలం కూడా కనుమరుగు అవుతుంది తస్మాత్ జాగ్రత్తన్నారు,ఈ తరహా రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమన్నారు,సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ తన స్వగ్రామమైన బోనకల్లు మండలం నారాయణపురంలోనే పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకోలేకపోయారని ఇదొక్క ఉదాహరణ చాలు మధిర నియోజకవర్గంలో మీకున్న ప్రజాదరణ ఎలాంటిదో తెలిసిపోతుందన్నారు.పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు గారు ఓ మంచి నేత శాంతి కాముకుడు. మీ దుర్మార్గపు హత్యా రాజకీయాలు భరించలేక సామినేని రామారావు గారు, మీ నుంచి చాలా దూరంగా ఉన్నారన్న సంగతి నియోజకవర్గ ప్రజలకు, మీ పార్టీ కేడర్ కు స్పష్టంగా తెలుసు. మీ పార్టీలో విలువలు కలిగిన నేతలు మీ సెటిల్మెంట్, కిరాయి, హత్య రాజకీయాలు నచ్చక దూరంగా వెళ్లిపోయిన సంగతి నియోజకవర్గమంతా తెలుసనని అన్నారు.సీపీఎం అంటే హత్యారాజకీయాలకు రక్తపాతానికి మారుపేరుగా మారింది.ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హింసాత్మక ఘటనలనే ప్రేరేపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతూ.. ఆర్థిక దోపిడీకి సీపీఎం నాయకులు కేంద్రంగా మారారు. సీపీఎం అంటేనే మాఫియా ముఠాలా చెలరేగిపోతున్నారు.సామినేని రామారావుగారి హత్యలో సూత్రధారులు, పాత్రధారులు ఎవరు అనేది తేలేవరకు మాట్లాడవద్దన్న ఏకైక లక్ష్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు మౌనంగా ఉన్నారని తెలిపారు,రామారావు హత్యలో పాల్గొన్న దోషులు ఎంతో కాలం తప్పించుకు తిరుగు లేరని,సీపీఎం పార్టీ కోసం దశాబ్దాలుగా ఆస్తులు అమ్ముకొని విలువలు కట్టుబడి రాజకీయాలు చేస్తున్న వారిని పక్కన పెట్టారన్నారు,అదే సమయంలో నేర చరిత్ర, హత్య రాజకీయాలు, గతంలో పనిచేసిన పార్టీలో నిధుల దోపిడీ, ఆ పార్టీ నుంచి బహిష్కరణ చరిత్ర కలిగిన ఇతర జిల్లాల నుంచి వచ్చిన నున్నా నాగేశ్వరరావు నేర చరిత్ర కలిగిన బండి రమేష్ వంటి వ్యక్తులకు పార్టీ కీలక పదవులు కట్టబెట్టారంటే సీపీఎం పార్టీలో విలువలు ఏ మేరకు ఉన్నాయో అర్థమవుతుందన్నారు,అభివృద్ధికి ఆమడ దూరంలో, నిత్యం హత్యా రాజకీయాలు, దొమ్మీలు, పోలీస్ కేసులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించిన మహా నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు,గాంధీ మహాత్ముడు చూపించిన శాంతి మార్గాన్ని ఎంచుకొనీ మధిర నియోజకవర్గమే తన రాజకీయ క్షేత్రంగా మార్చుకున్న దీశాలి భట్టి విక్రమార్క,అభివృద్ధి ఆయుధంగా చేసుకొని కాలికి బలపం కట్టుకొని పల్లె పల్లెకు తిరిగి 20 ఏళ్ల వ్యవధిలో రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత భట్టి విక్రమార్కకుదక్కుతుందన్నారు,ఈరోజు మధిర నియోజకవర్గంలో పల్లె పల్లెన రహదారులు, పరిశుభ్రమైన తాగునీరు,సాగు నీటి వసతి,ఉన్నత విద్యాసంస్థల తో అభివృద్ధికి మారుపేరుగా విలసిల్లుతుంది అంటే అది కేవలం భట్టి విక్రమార్క గారి కృషి మాత్రమేన్నారు,ఒకనాడు గొడవలు,ఘర్షణలు, కక్ష్య పూరిత మధిరను అభివృద్ధిలోకి నడిపించారు. కక్ష్యపూరిత రాజకీయల నుంచి మధిరను ఆదర్శవంతమైన ప్రాంతంగా మలిచారని,ప్రతి గ్రామానికి రోడ్లు,తాగు,సాగు నీరు అందించి ప్రతి చేతికి పని కల్పించి.. ఆర్థిక సాధికరత సాధించేలా ప్రణాలికలు అమలు చేసిన దార్శనిక నాయకత్వం భట్టి విక్రమార్కదన్నారు.ప్రతి పొలానికి నీళ్లు అందితే.. ఏడాదంతా వ్యవసాయం నడిస్తే..పగలు,ప్రతీకారాలు, గొడవలు,ఘర్షణ లేని వాతావర ణం ఏర్పడి ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని దార్శనికంగా ఆలోచన చేసి నదులు, ఏరులుపై ఆనకట్టలు కట్టిన అభినవ కాటన్ మన భట్టి విక్రమార్క అని అన్నారు,సుమారు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న పోలీసు కేసు కూడా నమోదు కాని,మచ్చలేని విలువలు కలిగిన రాజకీయ జీవితం భట్టి విక్రమార్కదనీ పత్రికా సమావేశంలో తెలియజేశారు.ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కోప్పుల గోవిందరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు,ఎర్రుపాలెం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి,కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,తూటికుంట్ల సర్పంచ్ తుల్లూరి లక్ష్మీనరసయ్య,రావినూతల సర్పంచ్ భూక్యా భద్రు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ కిరణ్ ఐదు వేల రూపాయలు వితరణ



**కారేపల్లి, జనవరి 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాలో అనారోగ్యంతో మృతి చెందిన నునావత్ రంగమ్మ కుటుంబానికి గంగారం తండా సర్పంచ్ నునావత్ కిరణ్ నాయక్, పిఆర్ ఏఈ అశోక్ అండగా నిలిచారు.కుటుంబ అవసరాల కోసం సోమవారం ఐదు వేల రూపాయలను వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ నాయక్ మాట్లాడుతూ కీర్తిశేషులు నునావత్ మోతిలాల్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపడుతున్న తన కుమారుడు పంచాయతీరాజ్ ఏఈ అశోక్ కుమార్ ను అభినందించారు.అదేవిధంగా కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిలాల్, మంగ, శ్రీను, మంగీలాల్, దేశిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు ఘనంగా సన్మానం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :**మండలంలోని భీమవరం గ్రామంలో పూర్వ యుపిఎస్ ప్రస్తుతం పీఎస్ భీమవరం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థినుల సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది 1965 నుండి 2000 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థినులు ఈ అపూర్వ కలయికకు హాజరయ్యారు1965–2000 బ్యాచ్‌కు చెందిన సుమారు 290 మంది పూర్వ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని.విజయవంతం చేశారు.65,70సంవత్సరాల వయస్సు.ముందుండి ఈ కార్యక్రమం నడిపించిన సంక్రాంతి కోటేశ్వరమ్మ.అనుమోలు ఉషా కిరణ్ సంగిరెడ్డి పద్మ జంగా నిర్మల దుర్గరాజ్ కళ్యాణి వచ్చినప్పటికీ,చిన్ననాటి విద్యార్థుల్లా మళ్లీ కలసి,పాఠశాల జ్ఞాపకాలను ఉత్సాహంగా పంచుకున్నారుఉపాధ్యాయులు,చదువు ఆటలు స్నేహాలు, బాల్య జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ భావోద్వేగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి నిరాటంకంగా కొనసాగింది.గత మూ డు నెలలుగా ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రణాళికాబద్ధంగా ఈ సమ్మేళనం. నిర్వహించబడింది.హైదరాబాద్ తిరుపతి విశాఖపట్నం వంటి వివిధ ప్రాంతా ల నుంచి పూర్వ విద్యార్థినులు హాజరయ్యారు.ఈ సమ్మేళనం పాఠశాల విద్య విలువను బాల్య స్నేహాల అనుబంధాన్ని గురుశిష్య సంప్రదాయాన్ని మరోసారి గుర్తు చేసింది అనంతరం ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేయడం జరిగింది

## మున్సిపాలిటీలో ముసాయిదాపై అఖిల పక్షం ఆగ్రహం

- ఊరు ఒక చోట వాడ ఒక చోట ఓటు ఒకచోట.





**కల్లూరు జనవరి 05 ప్రజా జ్యోతి:**కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఓటర్ల జాబితా ముసాయిదాపై అఖిలపక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఊరు ఒకచోట వాడొక చోట ఓటు ఒకచోట అనే అయోమయ పరిస్థితిలో ఓటర్లు మరియు ఎన్నికల పోటీలో పాల్గొనే ఆశావాకుల నిరాశ కల్లూరు లోని మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా ముసాయిదాపై అఖిలపక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు ముసాయిదాపై మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో 20 వార్డులు వారీగా మొత్తం ఓటర్లు18,864 కాగా అవి 23 పోలింగ్ కేంద్రాలు వార్డుల వారీగా విభజన ప్రక్రియలో తప్పులు తోపాటు ఓట్లు డబల్ ఉండటం జరిగిందని వాటన్నిటినీ సవరించాలని అఖిలపక్ష నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ను డిమాండ్ చేశారు . ఒక వార్డులో ఓట్లు మరో వార్డులో, మరో వార్డులో ఓట్లు ఇంకో వార్డులో ఉండడంతో గజిబిజిగా ఓటర్ల జాబితా ఉందని ఇది ఎలా సాధ్యమని అంటూ కమిషనర్ను సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు , న్యాయవాది రామ నరసింహారావు, బి ఆర్ ఎస్ నాయకులు లక్కినేని రఘు, నాయకులు తో పాటు పలుగురు ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో కూడా ఓటర్ల జాబితా తికమక గా ఈ ముసాయిదా మున్సిపాలిటీ ఎన్నికల్లో గందరగోళంగా ఉందని ఓటర్లు ఇబ్బంది పడతారని కావున ఈ జాబితాను సవరించాలని సూచించారు .అసెంబ్లీ పార్లమెంటు ఓటర్ల జాబితా వలె ఉండాలని కొన్ని ఓట్లు డబల్ ఉన్నాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరారు. ఈ అఖిలపక్షం కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మేనేజర్ నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్, 20 వార్డులలో ఉన్న అధికార ప్రతిపక్ష వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

- మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్

**ఖమ్మం ప్రజెంట్ ప్రజా జ్యోతి :**స్థానిక మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు జనవరి 10 లోపు https://tgobmms.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలుసహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్,దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.